**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ అంశములపై నిర్ణయము కొరకు ది.04-03-2011 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము
విజయవాడ, తేది.04-03-2011

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ

1/33- ది.12-01-2011న, ది.02-02-2011 మరియు ది.22-02-2011న జరిగిన తీర్మానములను ధృవపరచుట గురించి.

2/34- జిల్లా కలెక్టర్ గారు నెం.E6-7715/2000 ది.16.6.10 గల లేఖలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, విజయవాడ మరియు తాహశీల్దార్, విజయవాడ (అర్బన్) వారు పటమట ఆర్.ఎస్.నెం.169/1B2లో 320 చ.గ.ల స్థలము రెవిన్యూ రికార్డుల ప్రకారం నల్ల చెరువుగా వున్న స్థలము పటమటలో విజయకృష్ణా సూపర్ బజార్ బ్రాంచి ఏర్పాటుకు గాను విజయకృష్ణా సూపర్ బజార్ వారికి కేటాయించుటకు భూ బదలాయింపు (Alienation) చేయుటకు సిఫార్స్ చేసినట్లు తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ N.O.C / కౌన్సిల్ తీర్మానమును పంపవలసినదిగా కోరివున్నారు.

సదరు స్థలము సర్వే రికార్డుల ప్రకారం నల్లచెరువు పోరంబోకుగా గుర్తింపబడివున్నది. సదరు స్థలము విజయకృష్ణా సూపర్ బజార్ వారికి కేటాయించుటకు కౌన్సిల్ వారి నిర్ణయంతో N.O.C. ఇవ్వవలసివున్నది.

కావున పటమట, ఆర్.ఎస్.నెం.169 / 1B2 లోని 320 చ.గ.ల స్థలము సర్వే రికార్డుల ప్రకారం నల్ల చెరువుగా గుర్తింపబడిన స్థలము విజయకృష్ణా సూపర్ బజార్ బ్రాంచి ఏర్పాటు చేయుటకు గాను విజయకృష్ణా సూపర్ బజార్ వారికి కేటాయించుటకు N.O.C. జిల్లా కలెక్టర్ గారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-108745/11)

3/35- శ్రీ యలమంచిలి రవి గారు M.L.A. Vijayawada East ది. 14-2-2011 గల లేఖలో విజయవాడ ఈస్ట్ నియోజకవర్గ ప్రజలలో చాలా మంది దివంగత యలమంచిలి నాగేశ్వరరావు మాజీ M.L.A. కంకిపాడు నియోజకవర్గం విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నట్లు, దివంగత యలమంచిలి నాగేశ్వరరావు గారు 4 దశాబ్దాలుగా చిన్న, మధ్య తరగతి రైతుల సంక్షేమం కోసం పోరాడినట్లు వారి సంక్షేమం కోసం చాలా కృషి చేసినట్లు తెలుపుచూ వారు 1999 నుండి 2004 వరకు కంకిపాడు నియోజక వర్గ M.L.A. గా వున్నట్లు తెలుపుచూ వారి విగ్రహాన్ని పటమట, పంటకాలువ రోడ్డులో రైతుబజారు వద్ద ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, శ్రీ యలమంచిలి రవి గారు M.L.A. విజయవాడ ఈస్ట్ వారు కోరిన విధంగా పటమట పంటకాలువ రోడ్డు రైతుబజారు వద్ద దివగంత యలమంచిలి నాగేశ్వరరావు గారు కంకిపాడు నియోజక వర్గ మాజీ M.L.A. గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు గాను జిల్లాకలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదంనకు లోబడి అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-110210/11)

4/36- శ్రీ లగడపాటి రాజగోపాల్, M.P., గారు ది.25-01-2011 గల లేఖలో డా.పి.మల్లిఖార్జున రావు రిటైర్డ్ జాయింట్ డైరక్టర్, యానిమల్ హస్బెండరీ డిపార్ట్‌మెంట్ వారి లేఖను జతపరచుచూ, వెటర్నరీ కాలనీలో 1981-82 సంవత్సరములలో మొట్టమొదటగా ఇల్లు నిర్మించుకుని సదరు కాలనీలో కనీస సదుపాయములయిన కరెంట్, వాటర్, డ్రైనేజీ మొదలయిన వాటి ఏర్పాటులో విశేష కృషి చేసినట్లు వారు కోరిన విధంగా 3వ క్రాస్ రోడ్డు నుండి మున్సిపల్ మరియు వెటర్నరీ పార్క్ వరకు గల రోడ్డునకు డా.వొందూరి మల్లిఖార్జునరావు రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

డా.పి.మల్లిఖార్జునరావు, రిటైర్డ్ జాయింట్ డైరక్టర్ వెటర్నరీ కాలనీ వారు శ్రీ లగడపాటి రాజగోపాల్, M.P. గారికి వ్రాసుకున్న లేఖలో తాను సదరు కాలనీలో 1981-82 సంవత్సరములో ఇల్లు నిర్మించుకుని నివసించుచూ సదరు కాలనీలో నీటి, డ్రైనేజి, మొదలయిన వాటికి కృషి చేసినట్లు, తాను ప్రస్తుతం 73 సంవత్సరముల వయస్సుగల సీనియర్ సిటిజన్ అయినట్లు, తన ఇంటిముందు డోర్ నెం.52-1/5-11 (ప్లాట్ నెం.14) లో ప్రారంభమగు వెటర్నరీ కాలనీలోని 3వ క్రాస్ రోడ్డు నుండి మున్సిపల్ వెటర్నరీ కాలనీ పార్క్ చివరి వరకు మధ్యన వున్న రోడ్డునకు డా.వొందూరి మల్లిఖార్జున రావు రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు రోడ్డునకు ఎటువంటి పేరు లేనట్లు, 3వ క్రాస్ రోడ్డు నుండి మున్సిపల్ మరియు వెటర్నరీ పార్క్ డోర్ నెం.52-1/5-11 (ప్లాట్ నెం.14) నుండి 52-1/5-5 వరకు గల రోడ్డునకు డా.వొందూరి మల్లిఖార్జున రావు వీధిగా నామకరణం కొరకు ప్రతిపాదించడమైనది.

కావున వెటర్నరీ కాలనీలోని డోర్ నెం. 52-1/5-11 (ప్లాట్ నెం.14) నుండి 52-1/5-5 వరకు గల రోడ్డునకు డా. వొందూరి మల్లిఖార్జున రావు రోడ్డుగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-104587/11)

5/37- జిల్లా కలెక్టర్, కృష్ణా వారు నెం.H2/1671/10 ది.17.5.10గల లేఖలో డా.యు.యుగంధర్, మెంబర్ గవర్నింగ్ కౌన్సిల్, C.R.రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేధమెటిక్ etc. (AIMSCS) హైదరాబాద్ యూనివర్సిటి క్యాంపస్ హైదరాబాద్ వారి లేఖను జతపరచి వారి లేఖలో కోరిన విధంగా విజయవాడ నగరంలో ఏదైనా ప్రముఖమైన ఒక వీధికి లేక సర్కిల్‌కి ప్రొఫెసర్ C.R.రావు గారి పేరును నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

డా.యు.యుగంధర్ గారు మెంబర్ గవర్నింగ్ కౌన్సిల్ (AIMSCS) వారు తమ లేఖలో పద్మ విభూషణ్ ప్రొఫెసర్ C.R.రావు ప్రముఖమైన స్టాటిషియన్ అయినట్లు, రెండవ పంచవర్ష ప్రణాళిక రూపకర్తలో ఒకరైనట్లు భారతదేశంలో సైన్స్‌లో ప్రముఖమైన వ్యక్తి అయినట్లు, ఆయన స్కూలు చదువు నూజివీడులో, నందిగామలో మరియు వైజాగ్‌లో డిగ్రీ మరియు P.G.కోర్సు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగినట్లు తెలుపుచూ విజయవాడ నగరంలోని ఒక వీధికి వారి పేరు నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై సదరు C.R.రావు గారి పేరును నామకరణం చేయుటకు వివిధ రోడ్లను పరిశీలించిన తదుపరి మహాత్మాగాంధీ రోడ్డు నుండి ఆకాశవాణి కేంద్రం (AIR) ప్రక్కనుండి TTD కళ్యాణమండపము, స్టేట్ గెస్ట్ హౌస్ నుండి ఇరిగేషన్ శాఖవారి ఆఫీసు వరకు గల రోడ్డునకు ప్రొఫెసర్ C.R.రావు గారి పేరును నామకరణం చేయుటకు సూచించబడినది.

కావున మహాత్మాగాంధీ రోడ్డునుండి ఆకాశవాణి కేంద్రం (AIR) ప్రక్కనుండి TTD కళ్యాణమండపము, స్టేట్ గెస్ట్ హౌస్ నుండి ఇరిగేషన్ శాఖవారి ఆఫీసు వరకు గల రోడ్డునకు ప్రొఫెసర్ C.R.రావు గారి పేరును నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-126731/10)

6/38- ది.10-2-2011 తేదీ గల లేఖ నందు సెక్రటరీ B.R.G.K.S.V. Educational Society వారు నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థును 25వ సంవత్సరముల కాలమునకు వారికి లీజుకు కేటాయించినారనియు, సదరు మొదటి అంతస్థు నందు 'గాంధీజీ మహిళా కళాశాల' ను 1991వ సంవత్సరములో ఏర్పాటు చేసినామనియు, జూనియర్ కాలేజిగా ప్రారంభించి తదుపరి డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను కూడా మహిళాల కొరకు ప్రారంభించుట జరిగినదనియు తెలియజేసియున్నారు. సదరు కళాశాల నిర్వహణ నిమిత్తము ప్రస్తుత లీజుకాలము ముగిసిన తదుపరి నుండి లీజుకాలమును మరియొక 25 సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా కోరియున్నారు.

నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థు నందు గల 3720 చ.మీల స్థలములో గల 23 రూములు మరియు 6020 చ.మీల ఖాళీ స్థలమును B.R.G.K.S.V. Educational Society వారికి మహిళా కళాశాల నిర్వహించుటకుగాను ది.31-01-1991 నుండి 30-01-2016 వరకు 25 సంవత్సరముల లీజుకు కేటాయించబడినది (జి.ఓ.యం.యస్.నెం.299,తేది.29-04-1993). సంవత్సరమునకు అద్దె రూ.27,020/-లుగా నిర్ణయింపబడి ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% పెంపుదలతో ప్రతి సంవత్సరము మార్చి 31 నాటికి చెల్లించవలసియున్నది. సొసైటీ వారు సకాలములో అద్దెలు చెల్లించుచున్నారు.

గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థును B.R.G.K.S.V. Educational Society వారికి కేటాయించుటపై వ్యతిరేకముగా విజయవాడ సిటిజన్స్ ఫోరం మరియు ఇతర అసోసియేషన్స్ వారు సదరు సొసైటీ వారు కమీషనరు గారి అనుమతి లేకుండా గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ నేమ్ బోర్డ్ మార్పు చేసినారనియూ, అనుమతి లేకుండా దక్షిణం వైపున గల మెట్ల మార్గము వాడుచున్నారనియూ వచ్చిన దరఖాస్తులననుసరించి కౌన్సిల్ తీర్మానము నెం.115, తేది.29-6-1995 మరియు గవర్నమెంటు వారి మోమో నెం.789/N1/93-25, తేది.13-2-1996 ప్రకారము, లీజు అగ్రిమెంటులోని షరతులను ఉల్లంఘించినందున అనగా అదనపు కట్టడములను నిర్మించుట, 25% సీట్లను మున్సిపల్ పాఠశాలలలో చదివిన విద్యార్థులకు కేటాయించుట లేదనియూ డొనేషన్లు మరియూ కాపిటేషన్ ఫీజులు వసూలు చేయుచున్నందున మరియూ సొసైటీ యొక్క ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగును కమీషనరు గారికి ప్రెసిడెంట్ మరియు చైర్మన్ హోదాలో తెలియపరచుట లేదను కారణములతో సొసైటీ వారిని సదరు లీజు బిల్డింగును నెలరోజులలో స్వాధీనము చేయవలసినదిగా ది.22-02-1996న నోటీసు జారీ చేయబడినది. సదరు నోటీసుపై B.R.G.K.S.V. Educational Society వారు W.P.No.5124/1996 నందు హైకోర్టులో కేసు వేసినారు. ది.18-1-2008 తేది గల హైకోర్టు వారి ఉత్తర్వులయందు గవర్నమెంటు వారి ఉత్తర్వులు తేది.13-2-96 మరియు లీజు రద్దు పరచుచూ జారీ చేసిన నోటీసు తేది.22-2-96లను **'set aside'** చేయుచూ చట్టప్రకారము మరలా చర్యలు తీసుకొనుటకు నగరపాలక సంస్థ వారికి అవకాశము ఇచ్చియున్నారు.

హైకోర్టు వారు ఉత్తర్వులపై అప్పటి కమీషనరు గారి ఆదేశముల ననుసరించి B.R.G.K.S.V. Educational Society వారు లీజు అగ్రిమెంటులోని నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించి యున్నందున తదుపరి చర్యలు తీసుకొనుటకుగాను సదరు కళాశాలను తనిఖీ చేసి రిమార్కులు ఇవ్వవలసినదిగా డిప్యూటీ ఎడ్యూకేషనల్ ఆఫీసరు, సిటీ ప్లానర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1 మరియు అదనపు కమీషనరు (జనరల్) గార్లను ది.17-1-2009 గల ఆఫీసు నోటు ద్వారా కోరడమైనది. మరియు ది.17-9-2009 మరియు 9-8-2010 తేదీ లందు కూడా రిమైండ్ చేయడమైనది.

గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్తును B.R.G.K.S.V. Educational Society వారికి కేటాయించిన లీజు కాలము ది.30-1-2016 వరకు కలదు. సదరు సొసైటీ వారు 2011వ సంవత్సరమునకుగాను అద్దె రూ.1,52,500/-లు డి.డి.నెం.575477, ది.22-1-2011 ద్వారా చెల్లించినారు.

B.R.G.K.S.V. Educational Society వారు కోరిన దానిపై కార్పోరేషన్ చట్టము ప్రకారము లీజుకిచ్చుటకు 3 సంవత్సరముల కాలపరిమితి వరకే కౌన్సిల్ వారికి అధికారము కలదు. 25 సం.ములకు లీజు పొడిగించుటకు కౌన్సిల్ వారి తీర్మానముతో ప్రభుత్వము వారి అనుమతి కూడా పొందవలసియున్నది. సొసైటీ వారు లీజు నిబంధనలను ఉల్లంఘించిన యెడల అపరాధ రుసుము(penality) విధించుట లీజు నిబంధనలలో పొందుపరచవలసియున్నది.

గతములో గాంధీజీ మహిళా కళాశాల నిర్వహణకు కేటాయించిన బిల్డింగు లీజుమొత్తము ప్రస్తుత మార్కెట్ రేట్ల కన్న తక్కువగా వున్నందున 2012 సం.ము నుండి సం.మునకు రూ.5.00 లక్షలుగా నిర్ణయించుటకు, గతములో సొసైటీ వారు లీజు నిబంధనలను ఉల్లంఘించిన దానిపై వివిధ శాఖల నుండి రావలసిన రిమార్కులకు లోబడి లీజుకాలము ది.30-1-2016తో ముగిసిన తదుపరి నుండి 3 సం.ముల కాలమునకు ప్రభుత్వ అనుమతికి లోబడి లీజు పొడిగించుటకు మరియూ తదుపరి కాలము పొడిగించుటకు ప్రభుత్వము వారి అనుమతి కొరకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్1-2632/91).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 16-03-2011

ఆర్యా,

విషయము : సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.04-03-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి

ది.04-03-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/33 ధృవపర్చడమైనది.

2/34 ఆమోదించడమైనది.
3/35 ఆమోదించడమైనది.
4/36 ఆమోదించడమైనది.
5/37 ఆమోదించడమైనది.

6/38 లీజు కంటిన్యూషన్ వున్నందున, కమీషనరు గారు కమిటీలో వున్నందున మార్కెట్టు విలువను దృష్టిలో వుంచుకొని 2012 నుండి రూ.5 లక్షలకు లీజు రేటు పెంచుటకు M.O.A లో వున్న కండీషన్స్‌ను వైలేట్ చేసిన యెడల పీనల్ ప్రొవిజన్ పెట్టుటకు మరియు వారి వినతిని ప్రభుత్వము వారికి 25 సం.ముల లీజు పెంపుదలకై పంపుటకు తీర్మానించడమైనది.

సం./- అశోక్‌మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//